# పాఠం 11 ఆహార భద్రత

## కీలక భావనలు

- ఆహార భద్రత: ప్రజలందరకు ఆహారం అందుబాటులో వుండే పరిస్థితిని ఆహార భద్రత అందురు.
- ఆహార ఉత్పతి: ఆహార ధాన్యాలను ఉత్పత్తిచేయటాన్ని ఆహార ఉత్పత్తి అందురు.
- ఆహార ఉత్పత్తి పెరిగితే ఆహార భద్రతను కల్పించటానికి అవకాశం ఏర్పడుతుంది.
- ఆహార అందుబాటు: ఉత్పత్తి చేయబడిన ఆహార ధాన్యాలను ప్రజలు వినియోగానికి లభించేటట్లు చేయటాన్ని ఆహార అందుబాటు అందురు.
- ఆహార ఉత్పత్తి తో పాటు ఆహార అందుబాటు అనేది ఆహార భద్రతలో ముఖ్య భావన.
- పట్టణ ప్రాంతంలో ఒక వ్యక్తికి రోజు వారీ కావల్సిన ఆహారం 2100 కాలరీలు
- గ్రామీణ ప్రాంతంలో ఒక వ్యక్తికి రోజు వారీ కావల్సిన ఆహారం 2400 కాలరీలు
- PDS: Public Distribution System (ప్రజా పంపిణీ వ్యవస్థ)
- ప్రజా పంపిణీ వ్యవస్థ: ప్రజలందరికి ముఖ్యంగా పేదవారికి ఆహార ధాన్యాలను చౌక ధరలకే సరఫరా చేసే వ్యవస్థే ప్రజాపంపిణీ వ్యవస్థ.
- FCI: Food Corporation of India ( భారత ఆహార సంస్థ)
- MSP: Minimum Support Price (కనీస మద్దతు ధర)
- బఫర్ నిల్వలు: భారత ప్రభుత్వం భారత ఆహార సంస్థ ద్వారా కొని నిల్వ చేసే ఆహార ధాన్యాలను బఫర్ నిల్వలు అందురు.
- కనీస మద్దతు ధర: ఆహార ధాన్యాలకు , వాటి ఉత్పత్తి చేయటానికి అగు ఖర్చు ఆధారంగా ప్రభుత్వం ప్రకటించిన ధరను కనీస మద్దతు ధర అందురు.
- ఆహార భద్రతను సాధించటానికి మన రాష్ట్రంలో అమలు చేయబడుతున్న కార్యక్రమాలు: పాఠశాలలో మధ్యాహ్న భోజనం, అంగనవాడి కేంద్రాలలో పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహార సరఫరా, రేషన్ షాపులు ద్వారా ఆహార ధాన్యాల సరఫరా.

www.digitalsocialteacher.in

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. ప్రకృతి వైపరీత్యం వల్ల ఒక సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గిందని అనుకుందాం. ఆ సంవత్సరంలో ఆహార ధాన్యాల లభ్యత పెరగడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవాలి?**

**ప్రకృతి వైపరీత్యం వల్ల ఒక సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గితే ప్రభుత్వం దిగువ చర్యలు తీసుకోవాలి.**

i. ఆహార లభ్యత పెంచడానికి ప్రభుత్వం నుంచి బఫర్‌నిల్వలు ఉపయోగించుకోవడం ముఖ్యమైన మార్గం.

ii. ప్రభుత్వం తన దగ్గర ఉన్న నిల్వల నుంచి ప్రజలకు కావలసిన బియ్యం అమ్మడం ద్వారా దాని లభ్యతను పెంచవచ్చు.

iii. ఆహార ధాన్యాల లభ్యత పెంచడానికి దిగుమతులు మరొక మార్గం.

**2. ఆహార ఉత్పత్తి పెరగడానికి ఆహార భద్రతకు మధ్య గల సంబంధాన్ని వివరించండి**

i. ఆహార భద్రతకుసరిపోయేటంత ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడం ముఖ్యమైన అవసరం. దీని అర్థం అధిక మొత్తంలో ఆహార పదార్థాలను రైతులు పండించగల పరిస్థితులను భారతదేశ ప్రభుత్వం కల్పించాలి.

ii. గత కొద్ది దశాబ్దాలుగా సాగు కింద ఉన్న భూమి ఇంచుమించు స్థిరంగా ఉంది. కనుక, ఆహార ఉత్పత్తి పెరగడానికి దిగుబడులు ముఖ్యమవుతాయి.

iii. ఆహార ఉత్పత్తి పెరగడానికి, ఆహార భద్రతకు మధ్య అనులోమ సంబంధం కలదు.

iv. ఆహార ఉత్పత్తి పెరిగితే ఆహార భద్రత పెరుగుతుంది. ఆహార ఉత్పత్తి తగ్గితే ఆహార భద్రత కూడా తగ్గుతుంది.

**3. బరువు తక్కువగా ఉండడానికి, ఆహార అందుబాటుకు మధ్య గల సంబంధాన్ని తెలియజేయడానికి మీ ప్రాంతం నుంచి ఒక ఊహాజనిత ఉదాహరణ ఇవ్వండి**

i. జాతీయ పోషకాహార సంస్థ చేసిన సర్వే ప్రకారం దే శంలోని పలు రాష్ట్రాలలో 1 నుంచి 5 సంవత్సరాల వయసున్న పిల్లల్లో 45% మంది తక్కువ బరువు ఉన్నారు.

ii. బరువుకు, ఆహార అందుబాటుకు మధ్య ప్రత్యక్ష సంబంధం కలదు.

iii. ఉదాహరణకు మా ప్రాంతంలో రాము అనే అబ్బాయికి సరైనా ఆహారం అందుబాటులో లేకపోవటం వలన బరువు తక్కువగా ఉన్నాడు.

**4. ''ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రజలకు ఆహార భద్రత ఉండేలా చూడగలదు''. ఈ వ్యాఖ్యానానికి వాదనలు పేర్కొనండి.**

i. భారతదేశంలో ఆహార ధాన్యాలు అందుబాటులో ఉండడానికి ప్రజలకు చౌక ధరల దుకాణాలు ఎంతో ముఖ్యమైనవి.

ii. చౌక ధరల దుకాణాలు అందరికీ తక్కువ ధరలతో ఆహార ధాన్యాలు అందిస్తున్నాయి.

iii. 2013లో భారత ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టం అనే ఒక కొత్త చట్టం చేసింది. ఇది ప్రజలకు ఉన్న ఆహారాన్ని పొందే హక్కుకు చట్టబద్ధత నిచ్చింది.

iv. ఈ చట్టం ప్రకారం తక్కువ ఆదాయం ఉన్న కుటుంబంలోని ప్రతి వ్యక్తికి సబ్సిడీ ధరకు 5 కిలోల ఆహార ధాన్యాలు అందుతాయి.

v. పై విధంగా **ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రజలకు ఆహార భద్రత ఉండేలా చూడగలదు.**

5. తప్పు వాక్యాలను సరి చేయండి.

i. ఆహార భద్రత సాధించడానికి ఆహార ఉత్పత్తిని మాత్రమే పెంచితే సరిపోతుంది. (తప్పు)

ఆహార భద్రత సాధించడానికి ఆహార ఉత్పత్తి ఆహార లభ్యతఆహార సక్రమ పంపిణీ సమర్థవంతమైన ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాపుల ద్వారా చౌకగా అందించుట మొదలైనవి కావాలి.

ii. ఆహార భద్రత సాధించడానికిఒకే పంటసాగును ప్రోత్సహించాలి. (తప్పు)

ఆహార భద్రతకు బహుళ పంటల నమునా తప్పని సరి. పంట మార్పిడి చేయాలి.

iii. తక్కువ ఆదాయం ఉన్న ప్రజలలో తక్కువ కాలరీల వినియోగం ఎక్కువగా ఉంటుంది. (అవును)

iv. ఆహార భద్రత సాధించడంలో చట్ట సభల ప్రాధాన్యత ఎక్కువ. (అవును)

v. పిల్లల్లో పోషకాహార లోపాన్ని సరిచేయడానికి ప్రజా పంపిణీ వ్యవస్థ ఉపయోగించవచ్చు. (అవును)

6. గ్రామీణ ప్రాంతాలలో కాలరీల వినియోగం గత కొద్ది కాలంగా (తగ్గింది). 2004-05లో తలసరి సగటు కాలరీల వినియోగం అవసరమైన దానికంటే (తక్కువగా) ఉంది. పట్టణ ప్రాంతంలో ఉంటున్న వ్యక్తికి రోజుకు కనీసం 2100 కాలరీలు అవసరం. పట్టణ ప్రాంతంలో 2004-05లో కాలరీల అవసరం వినియోగం మధ్య అంతరం (ఎక్కువ).

Prepared by:

**Rambabu Sunkari**

SA(SS)

ZPHS, Garudabilli

Vizianagaram Dt

www.digitalsocialteacher.in